# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 180 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 19 ఆగస్టు 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 180 19-08-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




## వాయుగుండం హెచ్చరిక...

అధికారులను అప్రమత్తం చేసిన సీఎం

మిగిలింది 2లో..



## ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను కలిసిన ప్రధాని మోదీ

- ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఎంపిక
- ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన రాధాకృష్ణన్
- ఎన్డీఏ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్
- మద్దతు కోరుతూ డీఎంకే అధినేత స్టాలిన్‌తో ఫోన్‌లో మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్
- తమ అభ్యర్థిని సోమవారం ప్రకటిస్తామని తెలిపిన ఇండియా కూటమి

న్యూఢిల్లీ ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, సోమవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత, ఎన్డీఏ అభ్యర్థిగా ఎంపికైన రాధాకృష్ణన్‌కు ప్రధాని శుభాకాంక్షలు


మిగిలింది 2లో..

## అమరావతికి..



# కొత్త రూపు...

- సీఆర్డీఏ సమావేశంలో చంద్రబాబు సర్కార్ కీలక అడుగులు
- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.904 కోట్ల కేటాయింపు
- మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు భూ సమీకరణకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశంలో 9 ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- అమరావతిలోని కీలక ప్రాజెక్టుల కోసం ప్రత్యేక ఎస్పీవీల ఏర్పాటు
- విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా చెరొక 100 ఎకరాలు



అమరావతి ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ ఆమోదించింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు

మిగిలింది 2లో..

## వైసీపీ విష ప్రచారాన్ని తిప్పికొట్టండి..

### టీడీపీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు

- వైసీపీ తప్పుడు ప్రచారాలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు
- ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే ప్రతిపక్షం పని అని వ్యాఖ్య
- 'సుపరిపాలనలో తొలి అడుగు' విజయవంతమైందన్న సీఎం
- కోటి 24 లక్షల కుటుంబాలను నేరుగా కలిశామని వెల్లడి
- పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ
- నేతలు, కార్యకర్తలు మరింత బాధ్యతగా, క్రమశిక్షణతో మెలగాలని సూచన



అమరావతి ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో వైసీపీ నిత్యం విషం చిమ్ముతూ, తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళపరిచే కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా

మిగిలింది 2లో..

## కేంద్రమంత్రులతో నారా లోకేశ్ భేటీ



న్యూఢిల్లీ ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో పలు కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఆయన పలు మంత్రులను కలిసి ఏపీలోని పలు సమస్యలను వివరించారు. అటు రాష్ట్రంలో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులకు సహకారం అందించాలని నిర్మలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు టీడీపీ పార్లమెంట్ కార్యాలయానికి వెళ్లిన లోకేశు TDP, JSP ఎంపీలు ఘనంగా సత్కరించారు. ఆయన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేశ్, మంత్రిగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, స్నేహపూర్వకంగా మాట్లాడారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై లోతైన చర్చలు జరిపారు.లోకేశ్ తన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరిస్తూ, కేంద్రం నుంచి అందుతున్న ఆర్థిక



సహకారానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా

మిగిలింది 2లో..



## బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్ష

తిరుమల ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్ఓ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు..**

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాల సమర్పణ.సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2న చక్రస్నానం. రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఈవో ఆదేశం. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ

మిగిలింది 2లో..

## కానూరు - మచిలీపట్నం రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోండి

### కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ

న్యూఢిల్లీ ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు - మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడతూ... ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు - మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుంది. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ - 65 కీలక పాత్ర పోషిస్తుంది. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ - గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును



అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డిపిఆర్‌లో చేర్చండి. విజయవాడ నగరంలో ట్రాఫిక్

మిగిలింది 2లో..

## అటిజం విద్యార్థులకు ఆసరా..

# 125 కేంద్రాల ఏర్పాట్లు

విజయవాడ, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రం లోని విభిన్న ప్రతిభావంతులకు చదువు నేర్పడంతో పాటు వారి భవితకు బాటలు వేసేందుకు ఏపీ ప్రభుత్వం కీలక కార్యచరణ అమలె చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్ (%ూూూ%) కృషి చేస్తోంది. ఇలాంటి విద్యార్థులను సాధారణ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి సమాన అవకాశాలు కల్పిస్తోంది. ట్యాబ్లలో 33 రకాల యాప్లను ఇన్స్టాల్ చేసి, బోధన చేయిస్తోంది. ఫ్యామిలీ యాప్కు పిల్లల ఐడీని లింక్ చేయడం ద్వారా విద్యార్థి ఎంత సేపు యాప్ ఉపయోగించారో పర్యవేక్షిస్తున్నారు. దివ్యాంగ విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇప్పటికే 679 భవిత కేంద్రాలు ఏర్పాటు చేయగా%ౌ% దేశంలో తొలిసారి అటిజం పిల్లల కోసం పట్టణాల్లో 125 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 85,046 మంది



మిగిలింది 2లో..

## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్...

# మద్దతిస్తారా..


**ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి**
**ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో ఉన్న రాధాకృష్ణన్**
**బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేపథ్యంలో జగన్ నిర్ణయంపై ఉత్కంఠ**

అమరావతి ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ



మిగిలింది 2లో..



## నేడు తీరాన్ని దాటనున్న వాయుగుండం...

- ఏపీకి వర్ష సూచన
- తీరం వెంబడి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరిక

అమరావతి ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం మరింత బలపడి కోస్తాంధ్ర వైపు దూసుకొస్తోంది. ఇది మంగళవారం

మిగిలింది 2లో..

# మాజీ ఎమ్మెల్సీ మంతెనకు కీలక పదవి..

## సహాయ మంత్రి హోదా



**అమరావతి ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ఇప్పటికే కీలకమైన పదవుల భర్తీ పూర్తి చేసింది.. పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చింది. తాజాగా టీడీపీ మాజీ ఎమ్మెల్సీకి కీలక పదవిని కట్టబెట్టింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాల సమన్వయకర్తగా మంతెన సత్యనారాయణ రాజును నియమించారు. మంతెన సత్యనారాయణరాజుకు సహాయ మంత్రి హోదా కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని జీఏడీ ప్రోటోకాల్ డైరెక్టర్‌కు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ ర్యాంక్ కూడా లభించింది. ఎన్నికల ముందు నుంచే వెంకటేష్ చంద్రబాబు కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా ఉన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా మంతెన సత్యనారాయణరాజును కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాలకు సంబంధించిన సమన్వయకర్తగా నియమించడం ఆసక్తికరంగా మారింది. మంతెన సత్యనారాయణ రాజు 2014-2019 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.. ఐదేళ్ల గడువు పూర్తయ్యాక మరోసారి అవకాశం దక్కుతుందని భావించారు.. కానీ ఆయనకు ఛాన్స్ రాలేదు. తాజాగా ప్రభుత్వం ఈ పదవిలో నియమించింది. గతవారం కుప్పం నియోజకవర్గంలోని వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. కుప్పం మార్కెట్ కమిటీ, పలమనేరు-కుప్పం-మదనపల్లె అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ూఖణూూ%)తో సహా వివిధ పదవులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ బీఆర్ సురేశ్ బాబును %ూఖణూూ% ఛైర్మన్‌గా నియమించారు. జీఎం రాజును కుప్పం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. ప్రియ శరవణ వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. కుప్పం మార్కెట్ కమిటీకి 13 మంది సభ్యులను ఎంపిక చేశారు. వీజీ ప్రతాప్ కుమార్ కుప్పం రెస్కో ఛైర్మన్‌గా, జి.విశ్వనాథ్ వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. రెస్కోకు కూడా 13 మంది సభ్యులను ఎంపిక చేశారు. కుప్పం ఏరియా ఆస్పత్రి కమిటీ వైస్ ఛైర్మన్‌గా భారతీ త్రిలోక్‌ను నియమించారు. ఆస్పత్రి కమిటీలో మరో ఐదుగురు సభ్యులు ఉంటారు.

# వాడపల్లిలో భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాల కల్పన

## - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు








**ఆత్రేయపురం, ఆగస్టు 18, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి రోజురోజుకీ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలను పెంచుతున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆయన ఆలయంలోని అంతరాలయ మూడు ప్రధాన ద్వార బంధాల వెడల్పు పనులను ప్రారంభించారు. అంతరాలయంతో పాటు మాడవీధుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను, కోనేరు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఊహించని విధంగా భక్తుల తాకిడి పెరుగుతుందన్నారు. భక్తుల రద్దీకి తగినట్లుగా ప్రభుత్వం ఆలయంలో సౌకర్యాల కల్పన పై దృష్టి సారించిందన్నారు. కంపార్ట్మెంట్లు, డార్మెటరీల నిర్మాణం, అద్దె గదుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మాడ వీధుల వెడల్పు పనులు కూడా జరుగుతున్నాయన్నారు. భక్తులు కనులారా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి, క్యూలైన్ల పెంపుకు ద్వార బంధాల వెడల్పు పనులు దోహదం చేస్తాయన్నారు. పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు దృష్టి సారించామని, స్వయంగా తాను జిల్లా అధికారులతో మాట్లాడానని 7 ఎకరాల్లో పార్కింగ్ స్థలం ఏర్పాటు జరుగుతుందన్నారు. ఒకేసారి 3వేల మంది భక్తులు కూర్చుని భోజనం చేసే విధంగా వకుళమాత అన్నదాన భవనం త్వరలో అందుబాటులోకి రానుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆగస్టు 15నుంచి మొదలయిందని అయితే మొదట్లో స్పెషల్ బస్సుల్లో ఈ సౌకర్యం లేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో వాడపల్లి ఆలయానికి వచ్చే బస్సుల్లో మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. టూరిజం అభివృద్ధి నిధులతో వాడపల్లి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రజలు, దాతలు సహకరిస్తున్నారని తెలిపారు. త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బండారుకు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కుసంపూడి రామకృష్ణంరాజు, గనిశెట్టి వీరేష్, సురేష్ రాజు,పప్పుల బుజ్జి, ఏపుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## - భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం, ఆగస్టు 18,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఎరువులు పక్కదారి పట్టి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న క్రమంలో ఎరువులు సమృద్ధిగా ఉన్నట్టు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని వివరించారు. కిలో ఎరువు కూడా పక్కదారి పట్టడానికి వీల్లేదన్నారు. సాగు అవసరాల మేరకే ఎరువులు తీసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల లెక్కలకు సంబంధించి భౌతికంగా ఆన్లైన్ రికార్డులతో లావా దేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు. యూరియాతో పాటు, డీఏపీ, ఎంవోపీ, ఎస్.ఎస్.పి, కాంప్లెక్సు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే వాటిని వినియోగించాలని సూచించారు. నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి :పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని మత్స్యకారులు సముద్రంపై వేటకు వెళ్లరాదని పల్లపు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వరదలు, వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలు ఇంకా ఉన్నాయని వాతావరణ శాఖ సూచించిందన్నారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 08856 293104 నెంబరు 24 గంటలు పనిచేస్తుందని అత్యవసర సేవల కోసం సంప్రదించాలని సూచించారు. అలాగే ఆర్డీఓ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూములు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. ప్రజలంతా అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనం వహించాలి

## -భారీ వర్షాలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్


**రాజమహేంద్రవరం, అక్టోబర్ 18(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**



ప్రజల సమస్యల పరిష్కార దిశలో అధికారులు మరింత జవాబుదారీతనం కలిగి ఉండాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. పౌర సేవల విషయంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని, అందుకు అనుగుణంగా నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 108 అర్జీలు స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖకు 42, పంచాయత్ రాజ్ %డ% గ్రామీణాభివృద్ధి శాఖకు 20, హోమ్ శాఖకు 16, మానవ వనరుల శాఖ (పాఠశాల విద్య)కు 6, విద్యుత్ శాఖకు 5, ఇతర శాఖలకు 24 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పునరావృతమవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించడంలో అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదిలో వరదనీరు పెరగడం వల్ల ధవలేశ్వరం బ్యారేజీ నుంచి మంగళవారం 10 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేసి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బలహీన వంతెనలు, కల్వర్టులపై వాహన రాకపోకలను నిలిపి వేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ/వార్డు సచివాలయాలలో మూడు రోజుల పాటు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, పంచాయతీ లలో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని డిపిఓ ను ఆదేశించారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లా, డివిజన్, మండల స్థాయి కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనగణ తోపాటు కులగణన కూడా చేపట్టాలి

## -బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ -జిల్లా అధ్యక్షుడుగా అర్నేపల్లి తిరుపతిరావు ఎన్నిక



**ఏలూరు, ఆగష్టు 18,(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనగణ తోపాటు కులగణనను కూడా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక పవర్ పేట లోని కొప్పుల వేలమ్మ కళ్యాణమండపం నందు బీసీ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులుగా అర్నేపల్లి తిరుపతిరావు ఎన్నికకార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకర్రావు మాట్లాడుతూ అలాగే బిసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. అలాగే బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని ఆ ప్రకారం అమలు చేయాలని కోరారు.నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా తిరుపతిరావు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తనును నమ్మి తన పైన పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే బడేటి చంటి ఆశీస్సులతో ఆయన అడుగుజాడల్లో బీసీ సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మారగాని చంద్ర కిరణ్, మాజీ జిల్లా అధ్యక్షుడు భీమవరపు పాపారావు, ఉక్కుర్తి నాగేశ్వరరావులంకా వెంకటేశ్వరరావు, బొరోతు బాలాజీ, పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


# ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో స్వచ్ఛ ఏలూరు కార్యక్రమం



**ఏలూరు, ఆగష్టు 18,(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

ఏలూరు,సత్రంపాడు లోని ఆదిత్య డిగ్రీ కళాశాల,%చీూ% మరియు రెడ్ క్రాస్,మానవతా సంస్థ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఏలూరు ఆర్ ఆర్ పెట్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ పరిసరాలలోని ప్లాస్టిక్, చెత్తను మరియ కలుపు మొక్కలను తీసివేయు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వర రావు మరియు వైస్ ప్రిన్సిపాల్ డి.వి.వి. ఫణి కుమార్ %చీూ% ఆఫీసర్ కే.హరిబాబు మరియు ఏవో సిహెచ్ కృష్ణ, మరియు రెడ్ క్రాస్ మానవతా సంస్థల సభ్యులు ఆలపాటి నాగేశ్వర రావు, నిర్మల, రత్నాకర రావు మరియు వాలంటీర్లు అయినా విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులతో నారా లోకేష్ భేటీ, పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్





**ఏలూరు, ఆగష్టు 18: (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

ఢిల్లీపర్యటనకు వచ్చిన యువనేత, ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్లమెంటు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం ఎంపీలతో నారా లోకేష్ కొద్దిసేపు సమావేశం అయ్యారు. రాష్ట్ర, పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల గురించి చర్చించడం జరిగింది. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీల, అశ్విని వైష్ణవ్, జైశంకర్, హర్దీప్ సింగ్ పూరి, లను కలిసి చర్చలు జరిపారు.కేంద్ర మంత్రులతో జరిగిన పలు భేటీలలో మంత్రి నారా లోకేష్ తో పాటు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ సహచర ఎంపీలు, పాల్గొన్నారు. కేంద్ర రహదారులు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లను కలిసిన సందర్భంలో నూజివీడు రింగ్ రోడ్డు, ఆర్వోబీలు సహా ఏలూరు పార్లమెంటు పరిధిలోని పలు ప్రాజెక్టులపై ఇటీవల తాను వినతి పత్రాలు ఇచ్చిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రులకు గుర్తుచేసారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 19 ఆగస్టు 2025

నిరంకుశత్వాన్ని ఎదిరించి తెలంగాణ తొలి బహుజన

# చక్రవర్తిగా చరిత్రకెక్కిన

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి





**ఆగస్టు 18: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నిరంకుశత్వాన్ని ఎదిరించి తెలంగాణ తొలి బహుజన చక్రవర్తిగా చరిత్రకెక్కిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కామనగరువులో ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు .ఈ కార్యక్రమంలో రాజులపూడి భీముడు, రాష్ట్ర %ంఎ% సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, కామనగరువు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీను, కామన రాజు, కాట్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వాడపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





**ఆత్రేయపురం, ఆగస్టు 18: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం పరిశీలించారు. ఆలయ ప్రధాన ద్వారం విస్తరణ పనులను ప్రారంభించిన ఆయన, మాడ వీధుల్లో సౌకర్యాల కల్పన, కోనేరు అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వివరణ ఇచ్చారు. పనులను వేగంగా పూర్తి చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని అర్చకుల నుంచి వేదాశీర్వచనం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కుసంపూడి రామకృష్ణరాజు, గనిశెట్టి వీరేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**ఆత్రేయపురం, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పేద కుటుంబంలో జన్మించి సామాన్యుల హక్కుల కోసం పోరాడిన తొలి బహుజన యోధుడు, మహానాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఆత్రేయపురం గ్రామంలో ఘనంగా జరిగాయి.కోటపేట నియోజకవర్గంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కూడా నిర్వహించారు.తరువాత గ్రామదేవత మహాలక్ష్మి అమ్మవారిని జగ్గిరెడ్డి దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు












**అమలాపురం,ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, %=ఙూ% ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చేపల మార్కెట్‌లో రూ.34 లక్షలతో నిర్మించబోయే షెడ్డు ఆధునీకరణ పనులకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు







**మలాపురం పట్టణం,ఆగస్టు18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మలాపురం పట్టణం చేపల మార్కెట్ లో నూతనంగా 34 లక్షలతో నిర్మించబోయే షెడ్డు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, RDS ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు, బిజెపి పట్టణ అధ్యక్షులు అయ్యల భాస్కరరావు గోపరకొండ గంగన్న స్వామి కొండేటి జయలక్ష్మి బండి శ్రీనివాస్ చల్లా రామకృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## 29వ వార్డులో రూ.40లక్షలతో ఆధునీకరించిన శ్మశానవాటికను

# సందర్శించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు









**అమలాపురం పట్టణం , ఆగస్టు 18: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణం 29 వ వార్డులో రూపాయలు 40 లక్షలతో ఆధునీకరించిన స్మశానవాటికను సందర్శించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, %=ఙూ% ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, అవుపాటి గోపాల్, కృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 27 వార్డులో నూతనంగా నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం పట్టణం,ఆగస్టు 18: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం పట్టణం 27 వార్డులో నూతనంగా నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, అమలాపురం పట్టణం టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, కౌన్సిలర్ బండారు గోవింద్, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, యేడిద శ్రీను, దున్నాల దుర్గ, భాస్కర్ల, %=ఙూ% ప్రసాద్, వలవల శివరావు, పిండి రాజా, నల్లా సుబ్బారావు, గెల్లా మీనాకుమారి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చల్లపల్లి జల్లివారిపేట వద్ద ప్రమాదానికి గురైన

# ఓఎన్జిసి ఆయిల్ ట్యాంకం

**ఉప్పలగుప్తం,ఆగస్టు 18: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి జల్లివారిపేట వద్ద ప్రమాదానికి గురైన ఓఎన్జిసి ఆయిల్ ట్యాంకర్.ట్రాక్టర్ కి సైడ్ ఇస్తుండగా పక్కకి ఒరిగిపోయిన ఆయిల్ ట్యాంకర్.ఆయిల్ ట్యాంకర్ ఫుల్ లోడుతో ఎస్.యానం అన్ లోడింగ్ పాయింట్ వద్దకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. %ఉచీ+జ% అధికారులుపట్టించుకోక పోవడంతో రహదారిపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.దీనికి తోడు ట్యాంకర్ లో పూర్తిగా ఆయిల్ గ్యాస్ నిండి ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనిని తొలగించే ప్రయత్నాలు ఇంతవరకు జరగలేదు దీని కింద నుండి ప్రజలు వెళ్తున్నారు. ట్యాంకర్ నిండా ఆయిల్ ఉండడం వల్ల ఏదైనా ప్రమాదం సంభవించ వచ్చునని ప్రజలు భయాందోళన చెందుతున్నారు తక్షణం సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకర్ ను తొలగించే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు.

## పర్యాటక ప్రాంతాలకు అనుమతి నిషేదం

### -ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం



**రంపచోడవరం, ఆగస్టు18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** వర్షాలు తగ్గేవరకు ఏజెన్సీలోని పర్యటకులకు పర్యాటక ప్రాంతాలకు అనుమతి లేదని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు.సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలు నుండి అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, తహసిల్దార్లు,ప్రత్యేక అధికారులతో భారీ వర్షాలు కారణంగా ప్రత్యేకమైన చర్యలు చేపట్టే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం,రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అన్ని మండలాలలో ప్రజలకు అత్యవసర సమయాలలో సహాయ సహకారాలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో ఎక్కడికి ఎక్కడ వరదలకు సంబంధించిన డ్యూటీలు వేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి పర్యటక ప్రాంతాలన్ని వర్షాలు తగ్గేవరకు పర్యాటకులకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ఆయన అన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాలలోని ప్రజలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటి రావద్దని అదేవిధంగా వర్షాలు తగ్గిన వెంటనే వివిధ రకాలైన వ్యాధులు ప్రభలకుండా పారిశుధ్య కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిర్వహించే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ ప్రజలకు అప్రమత్తం చేయాలని ఆయన అన్నారు.అన్ని మండలాలలో రెవిన్యూ శాఖ ద్వారా ప్రత్యేక విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అన్ని మండలాలలో వర్షాలు తగ్గేవరకు 24%ఇ%7 లో భాగంగా అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఎక్కడైనా వరదలకు సంబంధించిన సమస్యలు ఉన్న ఎడల అదేవిధంగా ఎక్కడైనా వరదలలో బాధపడుతున్న వారు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని టోల్ ఫ్రీ 18004252532, 08864243561 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరని ఆయన అన్నారు.

## ఫ్లెక్సీల నిషేధం నిర్ణయాన్ని ఉప సంహరించాలి

### -అఖిల పక్ష సమావేశంలో నాయకుల డిమాండ్



**రాజమహేంద్రవరం, ఆగస్ట్ 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** రాజమహేంద్రవరం నగరంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నగరపాలకసంస్థ తీసుకున్న ఏక పక్ష నిర్ణయంపై రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. స్థానిక ఎపి పేపర్‌మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణ సాయి కళ్యాణ మండపంలో రాజమహేంద్రి వారసత్వ సంపద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ దేశిరెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు జే.టి.రామారావు, రాష్ట్ర బీసీ నాయకులు కే.కే. సంజీవరావు, పిసిసి సభ్యులు బెజవాడ రంగారావు, ఏపీ పేపర్ మిల్ రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్.వి.వి.రెడ్డి, ఎన్.అప్పారావు, చుండ్రు సత్య వీరభద్రరావు, బి.అప్పారావు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, మాదిరాజు శ్రీనివాస్, సాయిబాబా, శ్రీపాద సుబ్రమణ్యం, తాడి సూరిబాబు, దూర్వాసుల సత్యనారాయణ, సురేష్, శ్రీనివాస్, రమణ తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు నగరంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేస్తుంటే అవి తొలగించకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఫ్లెక్సీలు పెడితే అనుమతి తీసుకోవాలని, జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేయడం సరికాదన్నారు. ఏ కార్యక్రమం చేసుకున్నా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సర్వసాధారణంగా మారిందని, అధికారులు పర్యావరణానికి హాని అంటూ ఏకపక్షంగా నిషేధం విధించడంపై మండిపడ్డారు. నగరంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థలను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం చెయ్యని అధికారులు ఈ విధంగా ఫ్లెక్సీల నిషేధం అంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నిర్ణయం ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని, అందరూ లక్షల రూపాయలు చెల్లించి హోర్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు వీలుకాదన్నారు. రోడ్ల కూడళ్లు, ఆలయాలు, ఆసుపత్రుల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నిబంధన విధించారని మరీ ఇంకెక్కడ ఏర్పాటు చేసుకోవాలని ప్రశ్నించారు. నగరంలో ఉన్నంత కాలుష్యం ఎక్కడా ఉండదని, గోదావరి నీరు పేరుతో మలమూత్రాలు తాగుతున్నామని, దీనిపై ఎన్ని ఉద్యమాలు చేసినా ఏ రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వాలు స్పందించిన పాపాన పోలేదని టీకే ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఫ్లెక్సీల నిషేధం నిర్ణయంపై ఇన్‌చార్జ్ కమీషనర్, కలెక్టర్ ప్రశాంతిని కలిసి అఖిల పక్షం తరపున విన్నవిస్తామని తెలిపారు. తక్షణం ఆమె స్పందించకపోతే వచ్చే సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు.

## రహదారులు అద్వాన్నం-చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



**వి ఆర్ పురం, ఆగస్టు 18 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** రేఖపల్లి గ్రామంలో ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో రహదారులపై వర్షపు నీరు అధికంగా చేరి ఆ నీటి ప్రవాహానికి రహదారి మార్గం గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ప్రభుత్వ వాహనదారులకు కూడా ఇబ్బందికరంగా మారింది. రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ సదుపాయం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం. ఆ రహదారి మార్గం లో మండల కేంద్రం కావడంతో మారుమూల గ్రామాల నుండి గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు విద్య వైద్య,నిత్యావసర నిమిత్తం ఎక్కువగా రాకపోకలు చేస్తు వుంటారు. అందువలన ఆ మార్గం మరింత అద్వానంగా తయారవ్వటానికి కారణం అవుతుంది. మారుమూల గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు స్థానిక గ్రామస్తులు, మండల నాయకులు అధికారులు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్న కానీ మండల నాయకులు కానీ ఉన్నత అధికారులు కానీ మాకెందుకు అని చోద్యం చూస్తున్నారే తప్ప ఆ సమస్య పరిష్కార దిశగా అధికార ప్రభుత్వం దృష్టికి తీసుకొని ముందుకు అడుగులు వేయడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రాణం నష్టం జరిగితే కానీ ఈ సమస్య పరిష్కారం అయ్యే మార్గం కనబడటం లేదని మండల ప్రజానీకం ఆవేదన చెందుతున్నారు. ప్రమాదాలు జరగకమునుపే అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ప్రభుత్వమును కోరుతున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న సేవలు మరువలేనివి



**టీ.నర్సాపురం, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం విలేకరి):** మక్కినవారిగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పాపన్న పాపన్న గౌడ్ చిత్రపటానికి దండలు వేసి నివాళులు అర్పించారు. గౌడ్ పెద్దలు, యూత్ కలిసి విజయోత్సవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంల జై గౌడ్ సేన అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్ కులస్తులు పాల్గొన్నారు. ఈడ వెంకటేశ్వరరావు, ఈడ సత్యనారాయణ, పానుగంటి మంగరాజు, ఈడ జగదీశ్వరరావు, నూతి సుబ్బారావు, ఈడ నాగరాజు, మిద్దె మాధవరావు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి సి ఐ గోపాలకృష్ణ



**చింతూరు, ఆగస్టు 18 (తెలుగు రాష్ట్రం విలేఖరి)** ప్రస్తుతం అల్లూరి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని మోతుగూడెం డొంకరాయి ఎగువ ప్రాంతాల్లో వాగులు పొంగి ఉదృతంగా ప్రవహించే అవకాశం ఉందని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలో ప్రజలు ఎవరు వాగులు దాటటం, చేపలు పట్టడం చేయరాదని కొండవాగులు ప్రవాహం ఉధృతిగా ఉందడంతో వాగుల వైపు వెళ్ళరాదని హెచ్చరించారు. అలాగే మోతుగూడెం పర్యాటక ప్రాంతాలు ఉన్నతాధికారుల ఆదేశాలతో తాత్కాలికంగా మూసివేయడం జరిగిందన్నారు. పర్యాటకులు గమనించాలని ఆయన అన్నారు. ఈ భారీ వర్షాల నేపథ్యంలో మారేడుమిల్లి నుండి భద్రాచలం ఘాట్ రోడ్డులో ప్రయాణాలు చేయరాదాని, అత్యవసర మైతే తప్ప ప్రయాణలు చేయరాదాని హెచ్చరించారు. అలాగే ఈ వర్షాల నేపథ్యంలో ఆరోగ్యాపరమైన తగు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండవలసిందిగా ఆయన కోరారు.

## చెరువుని తలపిస్తున్న రోడ్లు - పట్టించుకోని అధికారులు



**టీ.నర్సాపురం, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మక్కినవారిగూడెం గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ దగ్గర వున్న రోడ్ చాలా అధ్వానం గా వుంది. ఎవరికి చెప్పిన కాని ఎవరు పట్టించుకోవటం లేదని అన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం నీరు నిలువ ఉండటం వుండటం వల్లన విష జ్వరాలు అనేక రోగాలు వస్తున్నాయని. చిన్న పిల్లలు స్కూల్ కి వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు నాయకులు చొరవ తీసుకుని రోడ్లు పోయాలని కోరారు. ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నాం. కానీ కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుంది అనుకుంటున్నాం కానీ ప్రభుత్వంపై గ్రామస్తులు అసంతృప్తిగా ఉన్నామన్నారు.

## పోలవరంలో ఎడతెరపు లేకుండా వర్షం



**పోలవరం, ఆగస్టు18 (తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా నిరంతరాయంగా వర్షం కురుస్తూనే ఉంది. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకూ వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తూనే ఉండడంతో మండల కేంద్రంలో ప్రధానరహదారిలో వీదులు జలమయమయ్యాయి జనజీవనం స్థంభించింది. గూటాల పట్టిసీమ కొత్తపట్టిసీమ పోలవరం గ్రామాలలో ఏటిగట్టుకి ఇరువైపులా దిగువన ఉన్న నివాసాలు జలమయమయ్యాయి. పట్టిసీమ వీరభద్రపురం సంచార జాతుల కాలనీలలోకి వర్షంనీరు చేరి అక్కడి ప్రజానీకం ఇబ్బందులకు గురయ్యారు.

## మారుమూల గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తును అందించాలి

### -ఐటీడీఏ పీవో కట్ట సింహాచలం



**రంపచోడవరం, ఆగస్టు 18(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు క్వాలిటీ విద్యుత్ ను అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏపీ ఈపీడీసీఎల్ కార్యాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి నుండి వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని కరెంట్ సర్వీసులు ఏ విధంగా ఉన్నవి సర్వే చేయాలని ఆయన అన్నారు.మారుమూల గ్రామాలకు కరెంటు ఏర్పాటుకు ఫారెస్ట్ వారి సమస్యలు ఏమైనా మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొన్ని గ్రామాలలో కరెంటు ద్వారా అడవి జంతువులను కరెంటు పెట్టి వేటాడుతున్నారని అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధన ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా కరెంటు వాడుతున్న వాటిని ఎప్పటికప్పుడు బిల్లులు సకాలంలో చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సాధ్యమైనంతవరకు ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు క్వాలిటీ కరెంటు సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని కరెంటు కనెక్షన్స్ ఉన్నవి అదేవిధంగా ఒక్కొక్క మండలంలో ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రాజెక్టు అధికారి వారి వెంట ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాబ్రియల్,డి ఈ మల్లికార్జునరావు,ఏ ఈ లు దొరబాబు, సాలెం బాబు, అబ్బాయి దొర, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ధాటికి కుప్పకూలిన ఇంటి పైకప్పు



**ఎటపాక, ఆగస్టు18 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** గొమ్ము కొత్తగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న కాపవరం గ్రామంలో ఇటీవల భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎన్న భవానీకి చెందిన ఇంటి పైకప్పు కూలి రేకుల షెడ్డుమీద పడటం వల్ల ఇంటి స్లాబు రేకుల షెడ్డు పూర్తి గా ధ్వంసం అయ్యాయి. షెడ్ కింద ఉన్న ఆటో పాక్షికంగా ధ్వంసం అవ్వింది కుషిని సుభాష్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ కు సమాచారం ఇవ్వగా ఘటన స్థలాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించిన ఎమ్మార్వో కారం సుబ్బారావు, వీఆర్వో ధర్మరాజుని ఘటనా స్థలానికి పంపించి ప్రభుత్వం పరంగా వచ్చే నష్టపరిహారం వారికి అందించాలని అధికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వలన ఇంట్లో సమయానికి ఎవరూ లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పిందని భారీగా కురిసే వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుషిని సుభాష్, ఎన్న బాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు తాసిల్దార్ ఆకస్మిక తనిఖీలు

**జగ్గయ్యపేట, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం విలేకరి):**



ఎన్టీఆర్ జిల్లా జగయ్యపేట్ట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో సోమవారం రోజున మక్కపేట పోవు రహదారి పక్కన ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కో-ఆపరేటర్ సొసైటీ, పెనుగంచిప్రోలు గ్రామం ఇండియన్ ఆయిల్ కంపెనీ పెట్రోల్ బంకు నీ మరియు స్థానిక మెడికల్ షాపులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని రెగ్యులర్గా గ్రామంలోని మరియు మండల పరిధిలోని ప్రతి ఒక్క షాపులన్నీ పరిశీలిస్తున్న పెనుగంచిప్రోలు తాసిల్దార్ శాంతి ప్రియ. వీరితోపాటు రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు వీఆర్ఏలు, గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -రాష్ట్ర క్రీడాప్రాధికారిక సంస్థ డైరెక్టర్ జగదీశ్వరి



**పోలవరం, ఆగస్టు 18 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.వర్షాల కారణంగా జలప్రవాహాలు కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండొచ్చన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర కారణాలు తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల సమయంలోపొంగిపొర్లే వాగులు వంతెనలు దాటకుండా ఉండాలన్నారు.విద్యుత్ తీగలు పెద్ద చెట్లు దగ్గరగా వెళ్లరాదాని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# శాస్త్రీయమైన సాంప్రదాయ వ్యవసాయ పండుగ తీజ్



**టి. నర్సాపురం, ఆగస్టు 18(తెలుగురాష్ట్రం విలేకరి):**
బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో చింతల పూడి మండలం నామవరం గ్రామంలో బంజారాల తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాలు జరుపుకునే తీజ్ పండుగ శాస్త్రీయమైన సాంప్రదాయ వ్యవసాయ పండుగ అని అన్నారు. వెదురు బుట్టల్లో నవధాన్యాలు ఆడ బిడ్డలతో వేయించి వాటిలో ఏ విత్తనం మొలకలు బాగా వస్తాయో ఆ పంటలు వేసుకునే ప్రయోగాత్మక వ్యవసాయ పండుగ అని అన్నారు. ఈ పద్ధతిని కనిపెట్టిన బంజారా పూర్వీకులు తొలితరం గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్తలు అని అన్నారు. సంఘ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా ఆడబిడ్డలకు ప్రకృతి ప్రసాదించిన వరాల పండుగ తీజ్ అని జీవితంలో వచ్చే కష్టాలను ఓర్చుకుంటూ సహనంతో జీవించేలా బాధల్లో ధైర్యంగా పోరాడాలనే బతుకు పాఠంను తీజ్ పండుగ నేర్పుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలు ఈ తీజ్ పండుగను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. పుట్టినిల్లు కీర్తిని మెట్టినిల్లు ప్రతిష్టను పెంచేలా చిన్నప్పటినుండి ఆడబిడ్డలకు నడవడికను నేర్పే పండుగ తీజ్ అని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చంద్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాల తండాల్లో పాడిపంటలు మెండుగా ఉండాలని, సిరిసంపదలు నిండుగా ఉండాలని ఆడపిల్లలు కలలు కంటూ సాత్ భవానీల ఆశీస్సులు కోరుతూ చేసుకునే పండుగ తీజ్ అని అన్నారు. తీజ్ బుట్టలను ఆడపిల్లలు ఎత్తుకొని తీన్మార్ డప్పులతో సాంస్కృతిక బంజారా నృత్యాలతో ఊరంతా ఊరేగించుకుంటూ గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. నవరాత్రులు తీజ్ దీక్ష చేసిన ఆడబిడ్డలకు బంజారా భజరంగీ బేరి కమిటీ నాయకులు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో భూక్యా వేణుగోపాల్, ధరావత్ రవి, మూడు సోని, పుష్ప లక్ష్మి, గ్రామ ఆడబిడ్డలు వారి తల్లిదండ్రులు, కమిటీ నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి

**టీ. నర్సాపురం, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం విలేకరి):**
మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి జయంతి సందర్భంగా



పాపన్నకు పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం పాపన్న పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల టౌన్ గౌడ సంఘం అధ్యక్షులు మరీదు వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ 375 సంవత్సరాల క్రితమే బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడినటువంటి ఒక మహనీయుడు గౌడ కులంలో పుట్టటం గర్వకారణం అన్నారు. 10 మందితో గెరిల్లసైన్యంఏర్పాటు చేసిఅనతి కాలంలోనే 12 వేల సైన్యంతో ఔరంగజేబుపై తిరుగుబాటు చేసినటువంటి బహుజన చక్రవర్తి అని కొనియాడారు.దాదాపు తెలంగాణ ప్రాంతంలో 30 ఏళ్ల పాటు పరిపాలించి అనేక కోటలు నిర్మించాలని పేర్కొన్నారు. ప్రస్తుతముశిధిలావస్థలో ఉన్న కోటలను ప్రభుత్వాలు పునర్నిర్మించాలన్నారు. పాపన్న జయంతి అధికారికంగా ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వీరంకి పెద్ద సత్యనారాయణ, శ్యా మకూరి సత్యనారాయణ, పల్లగాని రాంబాబు, కాగితాల రాంబాబు, బైగాని చిన్నవెంకటేశ్వరరావు, పబ్బు జయరాజు, ఈడ నాగరాజు, చింతలపాటి మధు, పల్లగాని పోతురాజు, నూతి లక్ష్మీనారాయణ, బైగాని రాటాలు, పర్సా శ్రీనివాసరావు, బైగాని సతీష్, వందలాది మంది గౌడ్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం ప్యాకేజీ తీసుకున్న భూములను ప్రభుత్వం జప్తు చేసుకొని స్థానిక ఆదివాసులకు అప్పజెప్పాలి

## -ఆదివాసీ జెఏసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్

**కూనవరం, ఆగష్టు18(తెలుగు రాష్ట్రం విలేఖరి):**
పోలవరం ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న



ప్రభుత్వ, ప్యాకేజి తీసుకున్న భూములను ఆదివాసులకే అప్పజెప్పాలని,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ డిమాండ్ చేశారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ భూమిపై ఏ హక్కులు లేకపోయినా పరిహారం తీసుకుని ఆదే భూములను మైదానవాసులకు లీజులకు ఇచ్చుకుంటున్నారన్నారు.ఆ భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్థానిక ఆదివాసులకు పంచాలని డిమాండ్ చేసారు.వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ కు ఏజెన్సీ ప్రాంతంలో ఓటరు నమోదు, రేషన్ కార్డులు ఆధార్ కార్డులు మొదలైన గుర్తింపు పత్రాలు, సంక్షేమ పథకాలు ఇచ్చి తప్పు చేస్తుందని,ఇలా చెయ్యడం వలనే గిరిజన నేతలు నేతరులకు మా ఆదివాసీలకు తరసు వివాదాలు జరుగుతున్నాయని ఈ వివాదాలకు కారణం ప్రభుత్వ అధికారులేనని మండిపడ్డారు.ఏజెన్సీలో వారికి జారీ చేసిన గుర్తింపు పత్రాలు, సంక్షేమ పథకాలు వెంటనే వారివారి సొంత ప్రాంతాలకు బదిలీ చేయాలనీ డిమాండ్ చేసారు. కొన్ని రాజకీయ పార్టీలా అనుబంధం గిరిజన సంఘాలు ఆదివాసీ హక్కుల గురించి పోరాడుతున్నట్టు అనిపించిన నాన్ ట్రైబల్స్ కే ప్రయోజనం చేస్తాయని ఇటువంటి కుట్రాపూరిత చర్యలను ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నిషతంగా పరిశీలిస్తుందని అన్ని రాజకీయ పార్టీలు గమనించాలని సూచించారు.

# గ్రీవెన్స్ తో ప్రజలకు భరోసా

## -అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్- పీజీఆర్ఎస్ ద్వారా 11 అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, ఆగస్టు 18 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర ప్రజలకు భరోసా అంటూ అడిషినల్ కమిషనర్ పి.వి రామలింగేశ్వర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా మొత్తం 11 అర్జీలు వచ్చాయి అని వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 2, రెవెన్యూకి సంబంధించి 3, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 4, వార్డు సచివాలయాలకు సంబంధించి ఒకటి, అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి ఒకటి ఉన్నాయి అన్నారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను పీజీఆర్ఎస్ లో తెలుపవచ్చని ఈ సందర్భంగా అడిషినల్ కమిషనర్ పేర్కొన్నారు. అందిన అన్ని రాతపూర్వక ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వార్డు సచివాలయ ఉద్యోగులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా పెద్ద పెద్ద కాల్వలు పొంగి పొర్లుతున్న తరుణంలో వాహనదారులు పాదచారులు వాటిలో పడిపోకుండా రక్షణగా కాలువల వెంబడి సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా హైటెక్ బస్టాండ్, బొగ్గుల దిబ్బ, ఆదెమ్మ దిబ్బ, ఆల్కాట్ గార్డెన్స్ ప్రాంతాలలో రేడియం స్టిక్కర్లతో ఉన్న సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి సమయాలలో కూడా ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయన్నారు. అలాగే కాల్వలపై ఆక్రమణలు గుర్తించినట్లయితే తక్షణమే తొలగించాలని ప్లానింగ్ సెక్రటరీలను ఆదేశించారు. నగరంలో ఎక్కడ తాగునీటి పైపులైన్ లీకులు లేకుండా చూడటంతో పాటు క్లోరిన్ టెస్ట్ లు నూరు శాతం నిర్వహించాలని ఎమినిటీ సెక్రటరీలకు సూచించారు. మ్యాన్ హోల్స్ లకు మూతలు కచ్చితంగా ఉండాలని లేని చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు గోదావరికి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ఆల్కాట్ గార్డెన్ తుమ్మలోవ అంబేద్కర్ భవన్ చందా సత్రంలో పునరావాస కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని అడిషినల్ కమిషనర్ అన్నారు. ఆయా చోట్ల త్రాగునీరు, టాయిలెట్స్ వంటి కనీస సదుపాయాలు ఉన్నాయో లేవో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఆయా సచివాలయాల సిబ్బందికి సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించాలన్నారు. పన్ను వసూళ్ళు నూరుశాతం సాధించాలని అడ్మిన్ సెక్రటరీలకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, సెక్రటరీ శైలజవల్లి, సిటీ ప్లానర్ జి కోటయ్య, ఎంహెచ్ఓ ఎ వినూత్న, రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు అన్ని విభాగాల హెచ్ఓడీలు అధికారులు పాల్గొన్నారు.

# ముంపు మండలాలను సందర్శించిన ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్



**వి ఆర్ పురం, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
గోదావరి – శబరి నదులు వరదల వలన తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ చింతూరు డివిజన్ లో ఉన్న రోడ్డు బ్లాక్ పాయింట్స్ ను సందర్శించి మొదట సోకులేరు వాగు బ్లాక్ పాయింట్ సందర్శించి అక్కడ ఒక కంట్రీ బోట్ ను పోలీస్ రెవెన్యూ సిబ్బందిని ఆ ప్రాంతం లో నియమించారు. అనంతరం కూనవరం బ్రిడ్జి సందర్శించి శబరి – గోదావరి నదుల కదలికలను పరిశీలించారు. మూడు మండలాలకు పెద్ద బోట్స్ ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ వర్ష కాలంలో ఎవరు కూడా వాగులు దాటడం చేపలు పట్టడం వంటి కార్యక్రమాలు చేయకూడదని,దీనికి సంబంధించి ఒక సర్క్యులర్ జారీ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాదు వి ఆర్ పురం మండలం లోని అన్నవరం బ్రిడ్జి ను సందర్శించి వర్షం ప్రభావం వలన వాగు నీటి ఉధృతి చాలా ఎక్కువ ఉన్నదని గమనించారు. రాజుపేట, వడ్డిగూడెం గ్రామల ప్రజలు ఉమ్మడివరం వైపు కూలీ పనులకు వెళ్లి ఉమ్మడివరం వైపు ఆగిపోయిన ప్రజలకు భోజన సదుపాయం కల్పించాలని స్థానిక తహశీల్దార్ కు ఆదేశించారు. అన్నవరం వాగు దాటి కూలీ పనులకు వెళ్లటం విరమించుకోవాలి అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారకి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించిన డిజైన్ మంజూరు ఉత్వరులు త్వరలోనే వస్తాయి అని సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెల నుంచి శాశ్వత బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఓ సరస్వతి, యస్ఐ సంతోష్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కె.జగన్నాధపురం సొసైటీ ఛైర్మన్ గా నల్లా శ్రీను



**అయినవిల్లి, ఆగస్టు 18 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**
కె.జగన్నాధపురం ఉమామహేశ్వర ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ చైర్ పర్సన్ గా నల్లా శ్రీను బాధ్యతలు స్వీకరించారు. మిద్దె నూతన రవిరాజ్, సరెళ్ళ రాజ్ కుమార్ పర్సన్ లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, అంబాజీపేట మార్కెటింగ్ డైరెక్టర్లు మోర్త సత్తిబాబు, కుడుపూడి చంద్రశేఖర్ సత్యవేణి, బీజేపీ నేతలు మొగలి దుర్గారావు, నల్లా సత్తిబాబు శాలువా వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకురుమెల్లి మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో నిబద్ధతతో పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిద్దె పట్టాభి, పెచ్చెట్టి మల్లికార్జునరావు, మట్టపర్తి సత్యనారాయణ, నల్లా నాగబాబు, నల్లా గణేష్, కడలి పెద్ద, మోర్త భరత్, ములికి మూర్తి, మల్లాది మల్లిబాబు, మాస్టారు విఘ్నం, యర్రంశెట్టి శ్రీను, శీలం కిట్టయ్య, నల్లా పల్లంరాజు, పలువురు కూటమి నేతలు, జనసేన యువత పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

## -ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు నివాళి



**రాజమహేంద్రవరం, ఆగస్టు18 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
సర్దార్ పార్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని ఏపీ శెట్టిబలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు పాపన్న అని కొనియాడారు.గీత కులంలో పుట్టిన పాపన్న కుల, మతాలకు అతీతంగా సామాజిక హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకుడే అయినప్పటికీ ఆయన పోరాట పటిమ జాతీయ వ్యాప్తంగా ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని సత్తిబాబు నివాళులర్పించారు.రాజమండ్రి లాలా చెరువు సెంటర్లో ఇప్పటికే దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో గౌతు లచ్చన్న, పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఇటీవల కూటమి ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న సేవలను గుర్తిస్తూ లచ్చన్న జయంతిని ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహించేందుకు జీవో ఇచ్చిన సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వైఎస్ జగన్, వారి మంత్రి అప్పల రాజు గౌతు లచ్చన్న విగ్రహాల ఏర్పాటును అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారని, వారి చర్యలకు ధీటుగా కూటమి ప్రభుత్వం ఎంతో ఉదాత్తంగా ఆలోచన చేసి గౌతు లచ్చన్న జయంతిని అధికార కార్యక్రమంగా నిర్ణయించి, జీవో ఇవ్వడంఅభినందనీయమన్నారు.అంతేకాకుండా కల్లు ఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో గీత కులాలకు సహకారం అందిస్తూ ఇటీవల చంద్రబాబు నాయుడు గీత కులాలకు మద్యం షాపులు,బార్లలో 10 శాతం రిజర్వేషన్లు, అలాగే లైసెన్స్ ఫీజు లో 50 శాతం రాయితీ ఇవ్వడం పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శీలం గోవింద్, కొప్పిశెట్టి సుధీర్,చింతాకుల భాస్కర్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నూతన బస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు

## -విలీన మండలాల మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం సిద్ధం



**ఎటపాక, ఆగస్టు 18 (తెలుగు రాష్ట్రం విలేకరి):**
రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 కానుకగా మహిళల కోసం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం విలీన మండలాలకు వర్తించడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. రాజమండ్రి కాకినాడ విశాఖపట్నం నుండి భద్రాచలం బస్ సర్వీస్ నడపాలంటే ఇంటర్ స్టేట్ గా పరిగణించబడుతుంది. అందు నిమిత్తం మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి వీల్లేదు. కాబట్టి దీన్ని దృష్టిలో ఉంచుకొని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు రాష్ట్ర సరిహద్దు చివరి మండలంగా ఉన్న ఎటపాకలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు వేగంగా చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా డీపీటీఓ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు స్థల పరిశీలన చేసినట్లు తెలుస్తోంది. దాంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సర్వీస్ నడుస్తుంది కాబట్టి బస్సు బోర్డు కూడా భద్రాచలానికి బదులు ఎటపాకతో ఉంటుంది కాబట్టి మహిళలకు ఉచిత సర్వీస్ అందించడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఈ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. దాంతో విలీన మండలాల ప్రజానీకం మహిళలు కూటమి ప్రభుత్వం తీరుపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆంధ్ర సరిహద్దు వరకు ఉచిత బస్ అమలు చేయాలి -ఎమ్మెల్యే రోషన్ కుమార్



**చింతలపూడి, ఆగస్టు 18 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
ఆంధ్రాలో స్త్రీ శక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం తో తెలంగాణకు చెందిన కొన్ని బస్ సర్వీసులు రద్దు చేస్తున్నారని ఫలితంగా ఈ ప్రాంత ప్రయాణికులు ఆసుపత్రులకు వెళ్లే రోగులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇరు రాష్ట్రాల అధికారులు సమయంతో రద్దు చేసిన బస్సులు అన్నింటినీ పునరుద్ధరించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఏలూరులో కలెక్టర్ కార్యాలయం లో జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశంలో కోరారు. అందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.

# సర్ఫరాజ్ మెరుపు సెంచరీ



ముంబయి: ముంబయి స్టార్ ప్లేయర్ సర్ఫరాజ్ ఖాన్ బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో మెరుపు శతకంతో మెరిసాడు. టిఎన్‌సిఎ ఎలెవెన్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ 114 బంతుల్లో 138 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కేవలం 92 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆకాశ్ పార్కర్‌తో కలిసి ఆరో వికెట్‌కు 100 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ తర్వాత తొడ కండరాలు పట్టేయడంతో మైదానాన్ని వీడాడు. దీంతో తాజా సెంచరీతో సర్ఫరాజ్ భారత సెలెక్టర్లకు మరోసారి సవాలు విసిరాడు. గత కొంతకాలంగా మంచి ప్రదర్శనలే చేస్తున్నా సర్ఫరాజ్‌కు టెస్ట్ జట్టులో చోటు దక్కడం లేదు. సీనియర్ల కారణంగా అతనికి అవకాశాలు రావడం లేదు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌తో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ తొలి మ్యాచ్‌లోనే మెరుపు హాఫ్ సెంచరీ బాది ఆకట్టుకున్నాడు. ఆతర్వాత న్యూజిలాండ్‌పై 150 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అయితే సర్ఫరాజ్ సెంచరీ తర్వాత ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడ్డాడు. 4 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 21 పరుగులు మాత్రమే చేశాడు. మొత్తంగా 11 ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ, 3 హాఫ్ సెంచరీల సాయంతో 371 పరుగులు చేశాడు. టీమిండియాలో సీనియర్లు స్థిరపడటం చేత సర్ఫరాజ్‌కు సరైన అవకాశాలు రాలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపికైనా బెంచ్‌కే పరిమితమయ్యాడు. తాజాగా ఇంగ్లండ్ సిరీస్‌కు జట్టులో చోటే దక్కలేదు. ఆ సిరీస్‌కు ముందు సర్ఫరాజ్ ఇండియా ఏ తరఫున ఆడుతూ ఇంగ్లండ్ లయన్స్‌పై 92 పరుగులు చేశాడు. అయినా భారత మిడిలార్డర్ బలంగా ఉండటంతో అతను జట్టుకు ఎంపిక కాలేదు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో కరుణ్ నాయర్, సాయి సుదర్శన్ పెద్దగా ఆకట్టుకోలేకపోవడంతో టీమిండియా తదుపరి ఆడబోయే టెస్ట్ సిరీస్‌ల కోసం సర్ఫరాజ్‌ను పరిగణలోకి తీసుకోవచ్చు.

**గ్రూప్‌లు:** ఎ: టిఎన్‌సిఎ ప్రెసిడెంట్స్ ఎలెవెన్, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర

**బి:** రైల్వేస్, జమ్ము-కాశ్మీర్, బరోడా, ఒడిషా

**సి:** టిఎన్‌సిఎ ఎలెవెన్, ముంబయి, హర్యానా, బెంగాల్.

# అభిమన్యు ఈశ్వరన్‌కు పగ్గాలు

**దులీప్‌ట్రోఫీకి జట్టును ప్రకటించిన ఈస్ట్‌జోన్**

**తొలిరౌండ్ పోటీలకు ఇషాన్ కిషన్ దూరం**



ముంబయి: దులీఫ్ ట్రోఫీ తొలి లీగ్ పోటీలకు ఇషాన్ కిషన్ దూరమయ్యాడు. ఈస్ట్ జోన్ సారథిగా ఎంపికైన ఇషాన్ గాయం కారణంగా తొలి లీగ్ పోటీలకు దూరమైనట్లు ఒడిశా క్రికెట్ సంఘం సోమవారం ప్రకటించింది. దీంతో అతడి స్థానంలో కెప్టెన్సీ పగ్గాలను అభిమన్యు ఈశ్వరన్‌కు అప్పగిస్తున్నట్లు ఒడిసా బోర్డు తెలిపింది. 'అతడి స్థానంలో ఒడిశా వికెట్ కీపర్, బ్యాటర్ ఆశీర్వాద్ స్వెయిన్ ఈస్ట్ జోన్ స్క్వాడ్‌లోకి తీసుకున్నాం. సందీప్ పట్నాయక్‌కు అతడు బ్యాకప్‌గా ఉంటాడు. యువకెరటం స్వస్తిక్ సమాల్‌ను స్టాండ్ బైగా ఎంపిక చేశాం' అని ఒడిశా క్రికెట్ సంఘం ఎక్స్ వేదికగా వెల్లడించింది. దులీప్ ట్రోఫీలో ఆగస్టు 28న నార్త్ జోన్‌తో ఈస్ట్ జోన్ తలపడనుంది. **జట్టు :** అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్, దినేశ్ దాస్, శ్రీదామ్ పాల్, శరన్‌దీప్ సింగ్, కుమార్ కుషగ్ర, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మనీషి, సూరజ్ సింధు జైస్వాల్, ముకేశ్ కుమార్, మహ్మద్ షమీ, ఆశీర్వాద్ స్వెయిన్. స్టాండ్ బై : ముఖ్తర్ హుస్సేన్, వైభవ్ సూర్యవంశీ, స్వస్తిక్ సమాల్, సుదీప్ కుమార్, రాహుల్ సింగ్.

# కొత్త జట్టుతో భారత్‌ను ఓడిస్తాం..

## పాక్ చీఫ్ సెలక్టర్ ఆకిబ్ జావెద్

**ఆసియా కప్ 2025 కోసం 17 మంది సభ్యుల పాకిస్థాన్ జట్టు ప్రకటన**

**స్టార్ ఆటగాళ్లు బాబర్ అజామ్, రిజ్వాన్, నసీమ్ షాలపై వేటు**

**యువ ఆటగాళ్లతో కూడిన జట్టుతో భారత్‌ను ఓడిస్తామని చీఫ్ సెలక్టర్ ధీమా**

**పీఎస్‌ఎల్ ప్రదర్శనల ఆధారంగా ఆటగాళ్ల ఎంపిక**



ఆసియా కప్ 2025 సమీపిస్తున్న వేళ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) సంచలన నిర్ణయాలు తీసుకుంది. తమ స్టార్ ఆటగాళ్లయిన బాబర్ అజామ్, మహమ్మద్ రిజ్వాన్, నసీమ్ షా వంటి కీలక ఆటగాళ్లను పక్కనపెట్టి 17 మందితో కూడిన జట్టును ప్రకటించింది. అయితే, ఈ కొత్త జట్టుతోనే టీమిండియాను ఓడించగల సత్తా తమకు ఉందని పీసీబీ చీఫ్ సెలక్టర్ ఆకిబ్ జావెద్ ధీమా వ్యక్తం చేశాడు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆకిబ్ జావెద్ మాట్లాడుతూ.. "పాకిస్థాన్ టీ20 జట్టు భారత్‌ను ఓడించగలదు. భారత్-పాక్ మ్యాచ్ అంటే ఎప్పుడూ ఉండే ఉత్కంఠే వేరు. ఈ 17 మంది సభ్యుల బృందం ఏ జట్టునైనా ఓడించగల సత్తా ఉన్న జట్టు. వారిపై అనవసర ఒత్తిడి పెట్టకూడదు. కానీ ఈ జట్టుపై నాకు చాలా ఆశలు ఉన్నాయి" అని అన్నాడు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ మార్పులు చేసినట్లు ఆకిబ్ స్పష్టం చేశాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్ల ప్రదర్శనలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపాడు. "సాహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ వంటి ఆటగాళ్లు పీఎస్‌ఎల్‌లో అద్భుతంగా రాణించారు. నిలకడగా ఆడేవారికే జాతీయ జట్టులో చోటు దక్కుతుంది" అని వివరించాడు. బాబర్ అజామ్‌ను జట్టు నుంచి తప్పించడంపై స్పందిస్తూ.. "బాబర్ కొన్ని విషయాల్లో మెరుగుపడాల్సి ఉంది. ముఖ్యంగా స్పిన్‌ను ఎదుర్కోవడం, తన స్ట్రైక్ రేట్‌ను పెంచుకోవడంపై అతను దృష్టి సారించాలి. ప్రస్తుతం అతను ఆ దిశగా కష్టపడుతున్నాడు. బిగ్ బాష్ వంటి లీగ్‌లలో ఆడి తన ఫామ్ నిరూపించుకుంటే, అతనికి మళ్లీ అవకాశాలు ఉంటాయి. ప్రతిభ ఉన్న ఆటగాడిని ఎప్పటికీ పక్కన పెట్టలేం" అని తెలిపాడు. ప్రదర్శన ఆధారంగానే జట్టులో స్థానం ఉంటుందని, ఎవరి కెరీర్‌కూ ముగింపు పడినట్లు కాదని ఆకిబ్ జావెద్ తేల్చి చెప్పాడు.


# ధోనీ ఎప్పటికీ హెడ్ కోచ్ కాలేడు...

## కారణం ఇదే: ఆకాశ్ చోప్రా

**కోచింగ్ అనేది ఆటగాడి కంటే బిజీగా ఉండే ఉద్యోగమన్న ఆకాశ్ చోప్రా**

**ఏడాదికి 10 నెలలు కుటుంబానికి దూరం కావాలని వ్యాఖ్య**

**ధోనీ ఇప్పుడు ఆ త్యాగానికి సిద్ధంగా లేడని అభిప్రాయం**



టీమిండియా హెడ్ కోచ్ పదవిపై చర్చ జరుగుతున్న వేళ, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఈ బాధ్యతలు స్వీకరించే అవకాశం లేదని మాజీ క్రికెటర్, క్రికెట్ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డారు. కోచింగ్ అనేది చాలా కఠినమైన బాధ్యత అని, ప్రస్తుతం ధోనీ ప్రాధాన్యతలు అందుకు సరిపోవని ఆయన స్పష్టం చేశారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ ఆకాశ్ చోప్రా ఈ వ్యాఖ్యలు చేశారు. "కోచింగ్ చాలా కష్టమైన ఉద్యోగం. ఆటగాడిగా ఉన్నప్పటి కన్నా, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువ బిజీగా ఉండాల్సి వస్తుంది. ధోనీ ఇప్పటికే జీవితంలో ఎక్కువ కాలం సూట్‌కేసులతో ప్రయాణిస్తూ గడిపాడు. ఇప్పుడు ఆయనకు ఒక కుటుంబం ఉంది. మళ్లీ అలాంటి జీవితాన్ని గడపాలని ధోనీ కోరుకోడు" అని చోప్రా అభిప్రాయపడ్డారు. చాలా మంది మాజీ ఆటగాళ్లు కేవలం రెండు నెలల పాటు జరిగే ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కోచింగ్ ఇవ్వడానికి ఇష్టపడతారని, కానీ భారత జట్టుకు కోచ్‌గా ఉండటం పూర్తి భిన్నమైన వ్యవహారమని ఆయన గుర్తుచేశారు. "టీమిండియా హెడ్ కోచ్‌గా ఉంటే ఏడాదికి దాదాపు 10 నెలలు జట్టుతోనే గడపాలి. అంత సమయం కేటాయించడం చాలా కష్టం. ఒకవేళ ధోనీ అంత సమయం కేటాయించగలిగితే నేను ఆశ్చర్యపోతాను" అని ఆకాశ్ చోప్రా అన్నారు. ఈ కారణాల వల్లే ధోనీ హెడ్ కోచ్ రేసులో ఉండే అవకాశం లేదని ఆయన తన విశ్లేషణలో పేర్కొన్నారు.

# ఈస్ట్‌బెంగాల్ గెలుపు



కోల్‌కతా: డ్యురండ్ కప్-2025లో ఈస్ట్‌బెంగాల్ జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆదివారం రాత్రి జరిగిన క్వార్టర్‌ఫైనల్లో ఈస్ట్‌బెంగాల్ జట్టు 2-1గోల్స్ తేడాతో మోహన్ బగాన్ సూపర్‌జెయింట్స్‌ను చిత్తుచేసింది. కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ చివరి వరకు హోరాహోరీగా సాగింది. డైమండ్ హార్బర్ ఎఫ్‌సి, జంషెడ్ పూర్ ఎఫ్‌సిల మధ్య జరిగే మూడో క్వార్టర్‌ఫైనల్ విజేతతో ఈస్ట్‌బెంగాల్ జట్టు బుధవారం జరిగే రెండో సెమీస్‌లో తలపడనుంది. 38వ ని.లో హమీద్ అహదద్ గాయపడడంతో ప్రత్యామ్నాయంగా వచ్చిన డిమిట్రియోస్ పెనాల్టీని గోల్‌గా మలచడంతో ఈస్ట్‌బెంగాల్ 1-0 ఆధిక్యత సంపాదించింది. ఆ తర్వాత 52వ ని.లో ఈస్ట్‌బెంగాల్ మరో గోల్ కొట్టి 2-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. మోహన్ బగాన్ తరఫున ఏకైక గోల్‌ను 68వ ని.లో అనిరుధ్ థాపా చేశాడు.




## తగ్గేదే లే అంటోన్న తలైవా.. బాక్సాఫీస్ వద్ద
# లోకేశ్ కనగరాజ్ కూలీ ఊచకోత

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషించిన ప్రాజెక్ట్ కూలీ. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించాడు. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన కూలీ తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్ట్రీనింగ్ అవుతోంది. గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వచ్చిన ఈ మూవీ ఫస్ట్ డే నుంచి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. ఏడు పదుల వయస్సు దాటినా రికార్డుల విషయంలో తగ్గేదేలే అంటూ కుర్ర హీరోలకు గట్టిపోటీనిస్తున్నాడు తలైవా. తొలి వీకెండ్ కూలీ బ్లాక్ బస్టర్ వసూళ్లతో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. నాలుగు రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రికార్డు కలెక్షన్లతో దూసుకెళ్తోంది. కూలీ ఫస్ట్ వీకెండ్ రికార్డ్ వసూళ్లను సన్ పిక్చర్స్ అధికారికంగా షేర్ చేసింది. ఫస్ట్ వీకెండ్‌లో కూలీ కేవలం నాలుగు రోజుల్లోనే రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో వరల్డ్ వైడ్ హయ్యెస్ట్ గ్రాస్ కలెక్షన్స్ రాబట్టిన తమిళ సినిమాగా నిలువడమే కాదు.. తమిళ సినీ చరిత్రలోనే హయ్యెస్ గ్రాస్ కలెక్షన్ రాబట్టిన సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, ఉపేంద్ర, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్, శృతిహాసన్, అమీర్ ఖాన్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కించగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## యశ్ టాక్సిక్‌లో
# మరో భామ..
### ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా..?




కేజీఎఫ్ ఫ్రాంచైజీతో పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్ డమ్ కొట్టేశాడు కన్నడ స్టార్ హీరో యశ్ ఈ టాలెంటెడ్ యాక్టర్ లాంగ్ గ్యాప్ తర్వాత నటిస్తోన్న చిత్రం టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీకి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్నఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అయితే యశ్ టీంలో మరో భామ జాయిన్ అయిందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఎవరా బ్యూటీ అనుకుంటున్నారా..? రుక్మిణి వసంత్. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీ రోల్ కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని ఆసక్తికర వార్త సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. రుక్మిణి వసంత్ ఇప్పటికే పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఒకటైన కాంతార చాప్టర్ 1లో నటించే అవకాశం కొట్టేసిందని తెలిసిందే. అంతేకాదు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న ప్రాజెక్ట్‌లో కూడా ఛాన్స్ దక్కించుకుంది. శివకార్తికేయన్, ఏఆర్ మురుగదాస్ కాంబోలో వస్తోన్న మదరాసిలో కూడా మెరువనుంది. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ స్టార్ యాక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం కొట్టేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## ప్రేయసితో సీక్రెట్‌గా
# రాహుల్ సిప్లిగంజ్ ఎంగేజ్‌మెంట్



బిగ్ బాస్ సీజన్ 3 టైటిల్ విన్నర్‌గా గుర్తింపు తెచ్చుకున్న గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆర్ఆర్ఆర్‌లోని నాటు నాటు పాటతో ఆస్కార్ గెలుచుకొని అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నాడు. తాజాగా ఆయన తన ప్రేయసి హరిణి రెడ్డితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ వేడుక హైదరాబాదులో అత్యంత సన్నిహితుల సమక్షంలో సింపుల్‌గా జరిగింది.

**సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటోలు**

ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం గురించి అధికారికంగా రాహుల్ లేదా ఆయన కుటుంబం ఎలాంటి ప్రకటన చేయకపోయినా, వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో లీక్ అయ్యాయి. ఆ ఫొటోలు ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. రాహుల్ సాధారణంగా ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకునే వ్యక్తి అయినప్పటికీ, ఇంత ముఖ్యమైన జీవిత ఘట్టాన్ని రహస్యంగా ఉంచడం నెటిజన్లలో ఆసక్తికర చర్చకు దారితీసింది.

**కలర్‌ఫుల్‌గా మెరిసిన జంట**

ఎంగేజ్‌మెంట్ వేడుకలో రాహుల్%–%హరిణి రెడ్డి జంట ఆకట్టుకునే విధంగా మెరిసిపోయారు. కలర్‌ఫుల్ ట్రెడిషనల్ డ్రెస్సుల్లో వీరిద్దరూ చూడముచ్చటగా ఉన్నారని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. నిశ్చితార్థ ఫొటోలు చూసిన అభిమానులు, సినీ ప్రముఖులు రాహుల్ సిప్లిగంజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

**హరిణి రెడ్డి వివరాలపై ఆసక్తి**

రాహుల్ ప్రేయసి హరిణి రెడ్డి గురించి పూర్తి సమాచారం ఇంకా బయటకు రాలేదు. ఆమె గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో ఎక్కువైంది. ఇక పెళ్లి తేదీపై అధికారిక ప్రకటన కోసం రాహుల్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

**ఆస్కార్ గెలిచిన గాయకుడికి సీఎం గిఫ్ట్**

రాహుల్ సిప్లిగంజ్ పేరు నాటు నాటు పాటతో దేశవ్యాప్తంగా మార్మోగింది. ఆ పాటకు ఆస్కార్ అవార్డ్ రావడంతో తెలంగాణ గర్వకారణంగా నిలిచాడు. ఆ సందర్భంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు ప్రత్యేకంగా కోటి రూపాయల చెక్కు అందించారు.


## మీకు ఏ సమస్య ఉన్నా
# నా దగ్గరకు రండి'..
## ఫెడరేషన్‌తో చిరంజీవి



హైదరాబాద్ : 'మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరకు రండి' అని చిరంజీవి తమకు భరోసా ఇచ్చారని ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ తెలిపారు. సినీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చిరంజీవి ఫెడరేషన్ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రతి యూనియన్‌తో విడివిడిగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

చిరంజీవితో సమావేశం అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ మీడియాతో మాట్లాడుతూ, కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ తాము 15 రోజులుగా సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈరోజు చిరంజీవి తమను పిలిచి మాట్లాడారని వెల్లడించారు. 24 విభాగాల నుంచి 72 మందితో ఆయన చర్చించారని తెలిపారు. నిర్మాతలు తాము చెప్పేది వినకుండా తమ మీదే నిందలు వేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకు వెళ్లామని ఆయన తెలిపారు. సాధ్యం కాని, అమలు చేయలేని నిబంధనలు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులతో పాటు నిర్మాతలు కూడా బాగుండాలని, కానీ నిర్మాతలు పెట్టిన రెండు షరతులకు తాము ఒప్పుకుంటే నష్టపోతామని అనిల్ అన్నారు. ఈ విషయాన్ని చిరంజీవి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. 'మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరకు రండి' అని చిరంజీవి తమకు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. మంగళవారం జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, ఛాంబర్ నుంచి కూడా తమకు పిలుపు వచ్చిందని అన్నారు. చర్చలకు పిలిచారు కాబట్టి తాము ప్రస్తుతానికి నిరసన కార్యక్రమం ఆపేశామని తెలిపారు. తాము అడిగినట్లు వేతనాలు వస్తాయని భావిస్తున్నామని అన్నారు.

## లేహ్‌లో ఫుడ్ పాయిజనింగ్..
## 100 మంది బాలీవుడ్ ఫిల్మ్ వర్కర్లకు అస్వస్థత



లేహ్ : జమ్మూకశ్మీర్‌లోని లేహ్‌లో కలుషిత ఆహారం తిని 100 మంది సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. ప్రస్తుతం ఆ ఫిల్మ్ యూనిట్ వర్కర్ల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఆదివారం రాత్రి వేళ ఎస్ఎన్ఎం ఆస్పత్రికి ఆ పేషెంట్లకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పి, తలనొప్పి, వాంతులు అవుతున్నట్లు ఆ వర్కర్లు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ సినిమా షఉటింగ్ కోసం ఆ బృందం లేహ్‌లో ఉన్నది. ఆ కార్మికులు ఎవరూ స్థానికులు కాదు. ఆ లొకేషన్‌లో సుమారు 600 మంది భోజనం చేసినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. చాలా మంది రోగులను డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ తెలిపారు.

## అనుపమ పరమేశ్వరన్ 'పరదా'
# చిత్రానికి సెన్సార్ పూర్తి

**చిత్రానికి U/A సర్టిఫికేట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు**
**ఆగస్టు 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల**
**ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం**
**ఈ కథ నా ప్రాణం అంటున్న నటి అనుపమ**
**ముఖ్య పాత్రల్లో దర్శన రాజేంద్రన్, సంగీత**
**'ది ఫ్యామిలీ మ్యాన్' ఫేమ్ రాజ్ & డీకే సమర్పణ**

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మహిళా ప్రాధాన్య చిత్రం 'పరదా' విడుదలకు సిద్ధమైంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) ఈ చిత్రానికి U/A సర్టిఫికేట్ జారీ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆనంద మీడియా సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 22న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు. U/A సర్టిఫికెట్ లభించింది. 'పరదా'తో హృదయాన్ని హత్తుకునే ప్రయాణానికి సిద్ధంగా ఉండండి" అని తమ ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సినిమా కాన్సెప్ట్ తన మనసుకు ఎంతో దగ్గరైందని, తన సర్వస్వాన్ని ధారపోసి నటించానని అనుపమ పరమేశ్వరన్ ఇటీవల తెలిపారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజ్ అండ్ డీకే ఈ చిత్రాన్ని సమర్పిస్తుండటం విశేషం. ఆనంద మీడియా పతాకంపై విజయ్ దొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ ఈ సినిమాను నిర్మించారు. అనుపమతో పాటు దర్శన రాజేంద్రన్, సంగీత కీలక పాత్రలు పోషించారు. గోపీ సుందర్ సంగీతం అందించగా, మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు.




## అనారోగ్యంతో కోట శ్రీనివాసరావు సతీమణి మృతి



హైదరాబాద్ : విలక్షణ నటుడు కోటా శ్రీనివాస్ రావు గత నెలలో కన్నుమూసిన సంగతి తెలిసిందే. కోటా సతీమణి రుక్మిణి సోమవారం ఉదయం మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల జరిగిన భర్త మరణం ఆమెను మరింత కుంగదీసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే 1973 లో ఆమె డెలివరీ అయినపుడు ఆమె తల్లి మరణించారు. దాంతో తీవ్ర షాక్ కు గురైన రుక్మిణి.. దాదాపు 30 ఏళ్ల దాకా ఎవరినీ సరిగా గుర్తుపట్టలేనంత డిస్టర్బ్ అయింది. కోటా శ్రీనివాస్ చివరి రోజుల్లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. కాగా వీరి కుమారుడు ఆంజనేయ ప్రసాద్ ఆ యాక్సిడెంట్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339